క్లుప్తంగా

విజేతలకు బహుమతులు

జడ్చర్ల టౌన్: మండలంలోని మర్రిచెట్టుతండాలో గిరిజనులు ఆంజనేయస్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. గ్రామాల్లో క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కొన్నిగ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయం వద్ద శకటోత్సవం జరుపుకున్నారు.

చక్రాపూర్‌లో క్రికెట్..

అడ్డాకుల: మూసాపేట మండలం చక్రాపూర్‌లో గంటెల మణెమ్మ స్మారకార్థం ఆమె కుమారులు సత్యనారాయణ, రమేష్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో నిలిచిన వివేకానంద జట్టుకు రూ.5వేలు, రెండో స్థానంలో నిలిచిన డియర్‌కామ్రేడ్స్ జట్టుకు రూ.2500 నగదును నిర్వాహకులు అందజేశారు. లక్ష్మీనారాయణ, చిన్న బాలన్న, రఘురాములు, రవీందర్‌గౌడ్, కురుమూర్తి, గంటెల సాయన్న, చల్ల సురేష్, గోపాల్‌గౌడ్, మహేందర్‌గౌడ్, రాజేష్, శ్రీశైలం ఉన్నారు.

క్రికెట్ విజేత దేవరకద్ర జట్టు

దేవరకద్ర: మండలంలోని డోకూర్‌లో వారం రోజులుగా జరిగిన ప్రేమ్‌కుమార్, సంపత్‌కుమార్ స్మారక క్రికెట్ టోర్నీలో దేవరకద్ర జట్టు విజేతగా నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో దేవరకద్ర, ఆత్మకూర్ జట్టు తపడగా విన్నర్‌గా దేవరకద్ర, రన్నర్‌గా ఆత్మకూర్ జట్లు మిగిలాయి. విజేత జట్టు దేవరకద్రకు ట్రోఫీని రూ.40వేల నగదును అందజేశారు.

ముగిసిన పోటీలు

చిన్నచింతకుంట: మండలంలోని అప్పంపల్లిలో సంక్రాంతి పండగను పురష్కరించుకొని గ్రామ యువకులు మూడురోజుల పాటు గ్రామ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. బుధవారం ఫైనల్‌లో అప్పంపల్లి లెజెన్స్, అప్పంపల్లి స్ట్రైకర్స్ తలపడగా అప్పంపల్లి లెజెన్స్ విజేతగా నిలిచింది. విజేతలకు మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తులు దేవేందర్ రెడ్డి, శాంతి రెడ్డి, హరీశ్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు రఫీక్ భాస్కర్, గోవర్ధన్, శ్రీగురు, యాదవ రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఫజల్, నవీన్‌కుమార్, వెంకటేశ్వరెడ్డి ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పర్యటన

చిన్నచింతకుంట: మండలంలోని పలుగ్రామాల్లో బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఏదులాపురంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గూడూర్‌లో బ్యాగరి భాస్కర్, ముద్దుట మహేందర్ కొన్ని రోజుల క్రితం మరణించడంతో బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి వారి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇవేకాక మరిన్ని గ్రామాల్లో ఆయన పర్యటించి పలువురి పరామర్శించారు.

సద్దాం హుస్సేన్‌ను సన్మానించిన ఆల

భూత్పూర్: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు మహ్మద్ సాధిక్ కుమారుడు సద్దాంహుస్సేన్ ఉమ్రా యాత్రకు వెళ్తుండగా బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆయను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు మహ్మద్ సాధిక్, సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, యాసీన్, అప్సర్, రాములు, బాల్‌రెడ్డి, వెంకట్రాములు, అశోక్‌గౌడ్ ఉన్నారు.

పేదలకు చీరల పంపిణీ

చిన్నచింతకుంట: మండలంలోని అప్పంపల్లిలో గడ్డం బాలమ్మ జ్ఞాపకార్థంగా 200 మంది పేద మహిళలకు, వృద్ధులకు బుధవారం మాసన్న మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శంకర్, మాసమ్మ చీరలను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఆ ఫౌండేషన్ సభ్యులు కమలాకర్, సుదర్శన్, భగవాన్, బోయ నర్సింహులు, కరుణాకర్, కమలాకర్, వేముల రాజరెడ్డి, కుర్వశ్రీను, పాష, కురుసలి అంజన్న, బోయచందు పాల్గొన్నారు.

'బసవ క్రాంతి' పవిత్రమైనది



స్టేషన్ మహబూబ్‌నగర్: కర్నాటక రాష్ట్రంలోని కూడలి సంఘంలో జనవరి 14న జరిగే బసవ క్రాంతి దినోత్సవం పవిత్రమైనదని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు పి.శివుడు అన్నారు. పట్టణ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం తరపున బుధవారం పద్మావతీకాలనీలోని బసవేశ్వరుడి విగ్రహానికి సంఘం నాయకులు పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడి కూడలి సంఘం అనేది ఒక పవిత్రమైన క్షేత్రం అని అన్నారు. అనంతరం బసవ ప్రవచన, భజనలు నిర్వహించారు. నాయకులు కొండా వీరణ్ణ, మూలా సిద్ధిలింగం, వీరభద్రయ్య, రాజసింహుడు, ఎల్.నాగభూషణం, సంతోష్, ఉమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముగిసిన నగర సంకీర్తన

దేవరకద్ర: ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం కావడంతో నగర సంకీర్తనను మంగళవారం ముగించారు. భజన మండలి సభ్యులతో పాటు పిల్లలు, పెద్దలు చివరిరోజు పెద్దఎత్తున పాల్గొన్నారు. వీరప్పయ్యస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, వ్యాపారులు కల్వ కన్నయ్య, బిలకంటి సత్యం ఆధ్వర్యంలో సంకీర్తనలో పాల్గొన్న వారందరికీ సన్మానించారు.



కోయిల్‌కొండలో బహుమతులు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జడ్చర్ల: పెద్దగుట్ట నామాలగుండు చెన్నకేశవుడి దర్శనంకోసం బారులుతీరిన భక్తులు



మూసాపేట మండలం జానంపేటలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత



భూత్పూర్ మండలం కొత్త మొల్గరలో శకటోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరం

ఆలయాల్లో ప్రత్యేకపూజలు

- గాలిపటాలు ఎగరవేసిన చిన్నారులు, పెద్దలు
- ఎటుచూసినా సందడే
- అలరించిన మహిళల ముగ్గులు
- పలు క్రీడల నిర్వహణ
- విజేతలకు బహుమతులు ప్రదానం

సాక్షి నెట్‌వర్క్: సకల సంపదలిచ్చే సంక్రాంతి లక్ష్మి జిల్లావాసుల లోగిళ్లలో నడయాడింది. మంగళ, బుధవారాల్లో జరిగిన సంక్రాంతి పండుగ వేడుకల్లో జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల్లో మునిగి తేలారు. బుధవారం కనుమ పండుగను వైభవంగా జరుపుకున్నారు. పలు చోట్ల ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులను వేశారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దగుట్టపై ఉన్న నామాలగుండులోని చెన్నకేశవుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. యాదవసంఘం ఆధ్వర్యంలో ఉద్దాల ఉత్సవం వైభవంగా జరిపించారు. ఉద్దాలొత్సవం అనంతరం శకటోత్సవం జరిపించారు. ఉత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గుట్ట కింద ఉన్న ఈదమ్మ ఆలయంను దర్శించిన ప్రజలు నామాలగుండుకు వెళ్లారు.

- భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్‌లో శ్రీఆంజనేయస్వామి పల్లకి సేవలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మద్దిగట్ల, కొత్త మొల్గర గ్రామాల్లో నిర్వహించిన శకటోత్సవంలో పాల్గొని గ్రామస్తులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.
- నవాబుపేట మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాచారి ఇంటికో కోడి చొప్పున మొత్తం 1646కోళ్లను కరిపండుగ సందర్భంగా బుధవారం అందించారు.
- రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్, కల్లేపల్లి, ఈద్గాన్‌పల్లి, రాయపల్లి, మల్లేపల్లి, రాజాపూర్ గ్రామాల్లో మంగళవారం సంక్రాంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. యువకులకు వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు.
- మూసాపేట మండలం జానంపేట గ్రామంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సతీమణి కవిత ప్రారంభించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. శెట్టిశేఖర్, కృష్ణయ్య, ప్రతాప్‌రెడ్డి, నిరంజన్ ఉన్నారు.
- కోయిల్‌కొండలో టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు భార్గవి, దీక్షిత, కావలి పద్మ గెలుపొందారు. శ్రీనివాస్ గౌడ్, శ్రీహరిగౌడ్, దస్తగిరి, నర్సింహారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.
- దేవరకద్ర పట్టణంతో పాటు మండలంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువతకు క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మూడు రోజుల పండుగ సంబరాలలో ప్రజలు మునిగి తేలారు.



మహబూబ్‌నగర్ పాన్‌చౌరస్తాలో మిద్దెలపై గాలిపటాలను ఎగురవేస్తున్న యువకులు

రాజస్థానీల పండుగ వేడుకలు

సంక్రాంతి పండుగను ప్రతి ఏడాది జిల్లా కేంద్రంలోని రాజస్థానీలు సంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకుంటున్నారు. బుధవారం స్థానిక పాన్‌చౌరస్తాలోని తమ ఇళ్ల మిద్దెలపై రాజస్తానీ కుటుంబాలు సామూహికంగా పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మిద్దెలపై ఉంటూ అక్కడే పిండివంటలు ఆరగిస్తూ వేడుకలు నిర్వహించుకున్నారు. కుటుంబ సమేతంగా అందరూ గాలిపటాలు ఎగరవేశారు.



నవాబుపేట మండలం ఇప్పటూర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



మిడ్జిల్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు



భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో..



మిడ్జిల్ మండలం వెలుగొమ్ములలో..



నవాబుపేటలో కోళ్లు అందిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాచారి



మహబూబ్‌నగర్‌లో గాలిపటాలతో మార్వాడీ మహిళలు



మహమ్మదాబాద్ మండలం గాధిర్యాల్‌లో..

పకడ్బందీగా సర్వే నిర్వహించండి

- జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి

జడ్చర్ల టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయనున్న పథకాల లబ్ధిదారుల గుర్తింపు కోసం చేపడుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జెడ్పీ సీఈఓ, మండల ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంపీడీఓ విజయ్‌కుమార్, వ్యవసాయాధికారి గోపినాథ్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి(గురువారం) నుంచి 20వ తేదీ వరకు ఈ సర్వే కొనసాగుతుందని అన్నారు. అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఈనెల 21 నుంచి నిర్వహించే గ్రామసభలో ప్రదర్శించాలని పంచాయతీకార్యదర్శులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మంగౌడ్ సర్వే నిర్వహించే 7 బృందాలతో సమీక్ష జరిపారు.

- **రాజాపూర్:** గ్రామాల్లో సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు అందించాల్సి ఉందని తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మశ్చందర్, వ్యవసాయశాఖ అధికారి ప్రదీప్‌గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ భారతి పాల్గొన్నారు.

నేటి నుంచి సర్వే

హన్వాడ: ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారి సర్వేను ఈనెల16నుంచి (నేటినుంచి) 20వ తేదీవరకు చేపట్టనుండగా వీటిని అధికారులు పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ కిష్టానాయక్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్, ఎంపీఓ కృష్ణాజీరావు తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి గ్రామసభలు

నవాబుపేట: ఈ నెల 21నుంచి 24వ తేదీ వరకు గ్రామాలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయరాంనాయక్ తెలిపారు. మండల కేంద్రంలో గ్రామసభలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. అధికారులతో 7 ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి రోజుకు రెండు గ్రామాల చొప్పున బృందాలు వేర్వేరుగా గ్రామసభలు నిర్వహిస్తాయని ఆయన వివరించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఏఓ కృష్ణకిశోర్, వివిధ శాఖల అధికారులు బద్రునాయక్, గాయత్రి, జ్యోతి పాల్గొన్నారు.

- **భూత్పూర్:** సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ ప్రభాకర్ అన్నారు. మండల సమావేశం మందిరంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ రహమాన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికతో ఎన్‌పీఎల్ నిర్వహిస్తాం

నవాబుపేట: ఎన్‌పీఎల్(నవాబుపేట ప్రీమియర్ లీగ్) సీజన్-6ను క్రికెట్ అసోసియేషన్‌తో కలిసి పక్కా ప్రణాళికతో నిర్వహిస్తామని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహాచారి అన్నారు. సీజన్-5లో గెలుపొందిన క్రీడాకారులను ఆయన జేకే ట్రస్ట్ ద్వారా బుధవారం రూ.20వేలు విన్నర్‌కు, రన్నర్‌కు రూ.15వేల చొప్పున నగదు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్-6 కోసం ప్రావీణ్యం గల క్రీడాకారులను వేలం ద్వారా తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ సుధీర్‌బాబు, అంజనేయులు, నిరంజన్, శ్రీనివాస్, రవీందర్ సలావుద్దిన్, సురేందర్, బాను, విష్ణు, గిరి, మల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీచెన్నకేశవుడి రథోత్సవం

మిడ్జిల్: మండలంలోని వెలుగొమ్ములలో నిర్వహిస్తున్న లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు స్వాగతం పలికా రు. రంగారెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

- **నవాబుపేట:** సంక్రాంతి పండగను పురస్కరించుకొని మంగళవారం దేవాలయాల్లో శకటోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రథంలాగి ఉత్సవాలు ప్రారంభించారు. మండలంలోని రుద్రారం, కాకర్లపహాడ్, కాకర్‌జాల్, రుద్రారం, మరికల్, పోమాల్, ఇప్పసటూర్, కొల్లూర్, కొండాపూర్, లింగంపల్లి, కిషన్‌గూడ, బంగ్రంపల్లి, కొత్తపల్లి, చాకలపల్లి గ్రామాల్లో రైతులు దేవాలయాలచుట్టూ ఎద్దుల బండ్ల ప్రదక్షిణలు చేశారు.



వెలుగొమ్ములలో కొనసాగుతున్న లక్ష్మీచెన్నకేశవుడి రథోత్సవం

నేడు పురస్కారాలు ప్రదానం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కేంద్ర మాజీమంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని నేడు(గురువారం) సాయంత్రం 4గంటలకు తమ కళాశాలలో రంగస్థల నటులు దుప్పల్లి శ్రీరాములు, వరకవుల నరహరిరాజుకు స్ఫూర్తి పురస్కారంతో పాటు రూ.25 వేలు అందజేయనున్నట్లు జేపీఎన్‌సీఈ చైర్మన్ కేఎస్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథులుగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మాజీ ఎమ్మెల్సీ కె.యాదవరెడ్డి హాజరౌతారన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మధు కాగులకు ఘన నివాళి



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: తెలంగాణ ఉద్యమకారుడు మధుకాగుల వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటం వద్ద పాలమూరు లేబర్ సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ గడ్డమీది గోపాల్ మాట్లాడుతూ వివిధ సామాజిక ఉద్యమాలకు మధు కాగుల నాయకత్వం వహించి కూలీల హక్కుల సాధనకు పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఆలూరు చెన్నయ్య, ఎం.ప్రవీణ్‌కుమార్, యాదయ్య, రామునాయక్, రామలింగం, భూపతివెంకట్, ఎర్ర నర్సిములు, జీవరత్నం, పులిజాల విజయ్‌రాజ్, కాగుల శ్రీదేవి, రాములమ్మ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- గెలుపోటములు సమానంగా స్వీకరించాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్య జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కల్లేపల్లిలోమాజీ పీఏసీఎస్ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి స్మారక క్రికెట్, వాలీబాల్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. క్రికెట్‌లో విన్నర్‌గా నిలిచిన బచ్చిరెడ్డికుంటతండా వెంకటేష్ టీంకు రూ.10వేల నగదుతోపాటు ట్రోఫీని అందజేశారు. వాలీబాల్‌లో విన్నర్, రన్నర్ టీంలకు రూ.5వేల, రూ.2500 నగదులతో పాటు ట్రోఫీలను అందజేశారు. నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాధవాచారి, కృష్ణయ్య, శంకరయ్య, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరెడ్డి. రమేష్, శ్రీధర్‌రెడ్డి, రమణ పాల్గొన్నారు.



కల్లేపల్లిలో విజేతలకు ట్రోఫీలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తదితరులు

పోస్టర్ ఆవిష్కరణ

జడ్చర్ల టౌన్: ఈ నెల 30నుంచి ప్రారంభం కానున్న మండలంలోని గంగాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం కావటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఆలయ ట్రస్ట్ సభ్యులతోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పద్మావతికాలనీలో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



అయ్యప్పకొండపై పడిపూజ చేస్తున్న హన్మేష్‌చారి

స్టేషన్ మహబూబ్‌నగర్: మకర సంక్రాంతిని పురస్కరించుకొని మంగళవారం పద్మావతీకాలనీలోని అయ్యప్పగుట్టవద్ద భక్తిశ్రద్ధలతో పడిపూజ నిర్వహించారు. అంతకుముందు ఉదయం గణపతిహోమం, అయ్యప్పస్వామికి అష్టాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. హన్మేష్‌చారి పూజారి ఆధ్వర్యంలో పదునెట్టాంబడి పూజలు నిర్వహించారు. పడిపూజ సందర్భంగా అయ్యప్పనామస్మరణతో ఆ ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అయ్యప్పసేవా సమాజం అధ్యక్షుడు భగవంతురావు మాట్లాడుతూ 23ఏళ్లుగా మకర సంక్రాంతి సందర్భంగా పడిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముత్యం గురుస్వామి, చంద్రశేఖర్‌యాదవ్, పంబ రాజు గురుస్వామి, గోయెల్ శ్రీను, వెంకట్‌రెడ్డి, రవి, జయశంకర్ పాల్గొన్నారు.

- జడ్చర్ల పట్టణంలోని గంగాపురం రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ చేశారు. తెల్లవారుజామున స్వామి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం చేసి సాయంత్రం శబరిమలైలో జ్యోతి దర్శనం అనంతరం పడిపూజ నిర్వహించారు. పడి పూజ సందర్భంగా 18మెట్ల పడిని వెలిగించారు. ఆ ప్రాంతం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. పడిపూజలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు రంజిత్‌బాబు, సభ్యులు దేవతోపాటు అయ్యప్పస్వాములు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మానవ ప్రగతికి భగవద్గీత మార్గదర్శి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: మానవ ప్రగతికి భగవద్గీత మార్గదర్శి అని పాలమూరు సేవా భారతి విభాగ్ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సత్సంగ్ అధ్యక్షుడు బుచ్చయ్య అన్నారు. బుధవారం వెంకటేశ్వరకాలనీ, వడ్డెరబస్తీల్లో ప్రజలకు భగవద్గీతను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించి సంరక్షించాలని వారు సూచించారు. కార్యక్రమంలో సేవాభారతి, సత్సంగ్ నాయకులు చెన్నప్ప, గణేష్, రాజశేఖర్, రవిపాల్, సత్యనారాయణరెడ్డి, దండు గోపాల్, బ్రహ్మనందం, రమేష్‌రెడ్డి, సతీఫ్, బుట్ట శ్రీనివాస్, బాల్‌రాజు, వెంకటేశ్వరగౌడ్, గంగాధర్‌రెడ్డి, సాయిరాం, అంజనేయులు పాల్గొన్నారు.

